
విలేకరులు కావలెను
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560

Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994
Dare to Write... Dare to fight
# వజ్రభారతి
vajrabharathi@gmail.com
ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు
సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 5 సంచిక : 140 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: బుధవారం 20-5-2026 పేజీలు : 8 E-mail:vajrabharathi@gmail.com

ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం

## కొత్త హెల్త్ స్కీమ్

మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు

అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ

కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను సమర్పించాలి

2లో



## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు

బండి సంజయ్‌ని పదవి నుంచి దించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని విమర్శ

అది మంచి పద్ధతి కాదన్న మల్లు రవి

కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని నిలదీత

2లో

## ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం: సత్యకుమార్

నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేశామన్న సత్యకుమార్

785 ప్రైవేట్ ఆసుపత్రులకు నిధులు అందాయని విడుదల

ఇప్పటి వరకు మొత్తం రూ. 5,556 కోట్లు విడుదల చేశామని వెల్లడి

## పంచాయతీరాజ్ శాఖను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దుదాం



పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థలు చేసే అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ప్రజలకు తెలియాలి. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక పబ్లిక్ డాష్ బోర్డును తయారు చేయండి. దీనిలో రాష్ట్రంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, సంబంధిత అభివృద్ధి పనులు, అలాగే రోడ్ల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు ప్రతి ఒక్కరికి కల్పించాలని

2లో

స్వచ్ఛ రథం తరహాలోనే గ్రీన్ షాప్ విధానం ప్రజల్లోకి తీసుకువెళ్లండి

రోడ్ల పురోగతి తెలిసేలా ప్రత్యేక డ్యాష్ బోర్డు

స్వామిత్వ కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే శాఖలతో సమన్వయం అవసరం



## పొదుపు ఉద్యమానికి ఇ-సైకిళ్ల ఊతం

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలకు ఇ-సైకిళ్లు

ఈవీ కంపెనీలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

ఈవీలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి:** ఇంధన పొదుపు కోసం చేపట్టే కార్యాచరణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉద్యమంగా మార్చేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈవీ సైకిళ్లు, ఈవీ వాహనాల ను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి ఈవీ కంపెనీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. రాష్ట్రంలో స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు కార్యాలయాలకు ఎలక్ట్రిక్ సైకిళ్లు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మొత్తం 16 వేల ఎలక్ట్రిక్ సైకిళ్లను ఆ కార్యాలయాల సిబ్బందికి అందించాలని సీఎం నిర్దేశించారు. ఈవీ వాహనాలను సులభంగా కొనుగోలు చేసేలా రుణాలను అందించే ప్రయత్నం చేయాలని.. దీని కోసం ఓ ప్రత్యేక ఎస్పీవీని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈఎంఐ విధానంలో ఈవీ సైకిళ్లను

2లో

ఢిల్లీలో కీలక సమావేశాలతో బిజీగా ఉన్న నాదెండ్ల మనోహర్

రెండో రోజు చురుగ్గా సాగుతున్న నాదెండ్ల మనోహర్ ఢిల్లీ టూర్

కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్ తో భేటీ

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో కూడా సమావేశం

2లో

ఏసీబీ వలకు జలమండలి

## అవినీతి తిమింగలం..

- రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం
- హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్.ఎల్. కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు
- సోదాల్లో రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారం, ఆస్తి పత్రాల స్వాధీనం
- హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు
- మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అధికారుల అంచనా

2లో

## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపు

34 నుంచి 44 ఏళ్లకు పెంపు

నిరుద్యోగుల వినతుల మేరకు ఉత్తర్వులు

ఏడాది పాటు వచ్చే అన్ని నోటిఫికేషన్లకు వర్తింపు

నియామకాల ఆలస్యం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు లబ్ధి

యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు పెంపు

2లో

## బండి బగీరథ్ కేసు.. మరో సిట్ ఏర్పాటు

బండి బగీరథ్ బెయిల్ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి

ఆమెను లక్ష్యం చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు

తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం.. సిట్ ఏర్పాటు



తెలంగాణలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో మరో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ జరుపుతున్న హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియా వేదికగా జరిగిన అనుచిత, అవమానకర ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం.. దీనిపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఈ సిట్ పనిచేస్తుందని, న్యాయవ్యవస్థపై జరిగిన ఈ దుష్ప్రచార మూలాలను పూర్తిగా వెలికితీస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. బండి భగీరథ్‌కు సంబంధించిన

## 'పాలమూరు'కు యుద్ధప్రాతిపదికన భూసేకరణ

వీలైనంత త్వరగా సేకరణ జరగాలని ఆదేశం

ప్రజాప్రతినిధులతో ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్: పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల భూసేకరణనూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.

## పొదుపు ఉద్యమానికి ఇ-సైకిళ్ల ఊతం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు ఛార్జింగ్ స్టేషన్ల లాంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లతో పాటు మౌలికసదుపాయాల కల్పించటంపై ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం పేర్కొన్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్-హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.


## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

## ఢిల్లీలో కీలక సమావేశాలతో బిజీగా ఉన్న నాదెండ్ల మనోహర్

ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన రెండో రోజు అత్యంత చురుగ్గా సాగింది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ధ్యేయంగా కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్, సంయుక్త కార్యదర్శి సుజాత శర్మలతో మంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలతో పాటు కేంద్ర, రాష్ట్రాల మధ్య సరఫరా వ్యవస్థ సమన్వయంపై లోతుగా చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో మర్యాదపూర్వకంగా భేటీ అయి, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు, సరుకులు అందించేందుకు కేంద్ర సహకారాన్ని కోరారు. తమ ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలే అత్యంత ప్రాధాన్యమని, పౌరసరఫరాల వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు వేగవంతం చేస్తున్నామని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ చర్చలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించినట్లు తెలుస్తోంది.



## తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి గరిష్ఠ వయోపరిమితిని మరో పదేళ్ల పాటు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం సాధారణ ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్లుగా ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇది ఇప్పుడు 44 ఏళ్లకు పెరిగింది. ఈ అదనపు వయో సడలింపు నిబంధన ఏడాది పాటు రానున్న అన్ని నోటిఫికేషన్లకు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగాల భర్తీలో జరిగిన ఆలస్యం, కరోనా మహమ్మారి, నోటిఫికేషన్లు రాకపోవడం వంటి కారణాల వల్ల ఎంతోమంది నిరుద్యోగులు వయోపరిమితి దాటిపోయి నష్టపోయారు. ఈ నేపథ్యంలో వయోపరిమితిని పెంచాలంటూ నిరుద్యోగ యువత, అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన వినతులను సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం ఈ పదేళ్ల సడలింపు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలోని వివిధ నియామక సంస్థలు జారీ చేసే అన్ని రకాల జనరల్ ఉద్యోగాల నోటిఫికేషన్లకు ఈ కొత్త నిబంధన వర్తిస్తుంది. అయితే శారీరక దారుఢ్య ప్రమాణాలు అవసరమైన యూనిఫాం సర్వీసులకు మాత్రం ఈ సడలింపు వర్తించదు. పోలీస్, ఎక్సైజ్, ఫైర్, జైళ్లు, అటవీ శాఖల ఉద్యోగాలకు పాత నిబంధనలే కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# 'పాలమూరు'కు యుద్ధప్రాతిపదికన భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

భూసేకరణలో జాప్యం జరగకుండా తక్షణమే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామన్నారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమై సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికి కీలక సూచనలు చేశారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై సంబంధిత జిల్లాధికారులతో జిల్లా మంత్రులు సమీక్షించి పనుల్లో పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, రాకేశ్‌రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, సీఎస్ కె.రామకృష్ణారావు పాల్గొన్నారు.

**1226 గ్రామాలకు తాగునీరు : మంత్రి ఉత్తమ్**


పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు తొలిదశ కింద నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 1226 గ్రామాలకు తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిష్ఠాత్మక పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అనుబంధ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని కరువు పీడిత జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు తాగునీరు, పారిశ్రామిక నీటి సరఫరా అందిస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మంగళవారం జిల్లా ప్రాజెక్టులపై సచివాలయంలోఉత్తమ్ సమీక్షించారు. ప్రాధాన్యతలను పున:సమీక్షించడానికి, పనులను వేగవంతం చేయడానికి పక్షం రోజుల్లోగా మరోసారి జిల్లా ప్రాజెక్టులపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని జిల్లా ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.

**జూరాల పూడిక తొలగింపు**

గత బీఆర్ఎస్ పాలనలో పాలమూరు ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారు. పూడికతో జూరాల ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 8 టీఎంసీల కంటే తగ్గిపోయిందన్నారు. జలాశయాల పునరుద్ధరణకు కేంద్రం అమలు చేస్తున్న 'డ్రిప్'పథకం కింద జూరాల ప్రాజెక్టును చేర్చి ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. డ్రిప్ కింద పూడికతీతతోపాటు ప్రాజెక్టు భద్రత, నిల్వ సామర్థ్యం, నిర్వహణ మెరుగు అవుతుందని తెలిపారు.

# ఏసీబీ వలకు జలమండ అవినీతి తిమింగలం..

హైదరాబాద్‌లోని మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్-ఎస్‌బీ)లో భారీ అవినీతి బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు లభించడంతో అధికారులు సైతం విస్తుపోయారు. ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. ఈ రోజు ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో సుమారు రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



వీటితో పాటు పలు కీలకమైన ఆస్తి పత్రాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో నగదును లెక్కించి, బంగారు ఆభరణాలను సీల్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఏసీబీ ప్రాథమిక అంచనా ప్రకారం కుమార్ ఆస్తుల విలువ మార్కెట్‌లో సుమారు రూ.100 కోట్ల వరకు ఉండవచ్చని అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలలో మూడు ఫ్లాట్లు, ఆరు ఓపెన్ ప్లాట్లు, నిజామాబాద్ జిల్లాలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్టు గుర్తించారు. దీంతో పాటు కొన్ని కార్లు కూడా ఆయన పేరు మీద ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఎస్.ఎల్. కుమార్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఈ ఆస్తుల వెనుక ఉన్న ఆదాయ వనరులపై లోతుగా ప్రశ్నిస్తున్నారు. ఆయనకు సంబంధించిన బ్యాంకు లాకర్లను కూడా తెరిచి తనిఖీ చేయనున్నారు. గతేడాది డిసెంబర్‌లోనూ రవాణా శాఖకు చెందిన డిప్యూటీ కమిషనర్ మూడ్ కిషన్ కేసులో ఏసీబీ సుమారు రూ.100 కోట్లకు పైగా అక్రమాస్తులను గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వాటర్ బోర్డ్ అధికారి కేసులోనూ అదే స్థాయిలో ఆస్తులు బయటపడటం తెలంగాణలో కలకలం రేపుతోంది. ఈ సోదాలపై పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు సాయంత్రం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# బండి బగీరథ్ కేసు.. మరో సిట్ ఏర్పాటు

ముందస్తు బెయిల్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవి దేవి వద్దకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో కొన్ని ఐటీ సెల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ వేదికగా ఆమెను లక్ష్యంగా చేసుకుని కొన్ని అనుచిత పోస్టులను సర్క్యులేట్ చేశారు. బండి భగీరథ్‌కు గనుక ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, దానికి



ప్రతిఫలంగా జస్టిస్ మాధవి దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ తీవ్ర ఆరోపణలతో కూడిన పోస్టులను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వ్యవహారం న్యాయవ్యవస్థ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసు విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి తనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం విచారణ జరిపే న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఇలాంటి పోస్టులు పెట్టడంపై దిగ్భ్రాంతి వ్యక్తమైంది. దీనిపై తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నేతలు కూడా తీవ్రంగా స్పందించారు. ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేలా పోస్టులు పెట్టిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. న్యాయమూర్తుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సోషల్ మీడియా దాడికి సంబంధించి ఇప్పటికే ప్రధాన నిందితుడైన దామోదర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న మరికొందరిపై కూడా కేసులు నమోదు చేశారు. జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలోని సిట్ బృందం ఇప్పుడు ఈ పోస్టుల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు, ఏ ఐటీ సెల్స్ దీనిని వ్యాప్తి చేశాయనే కోణంలో లోతైన దర్యాప్తు ప్రారంభించింది.



## ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం: సత్యకుమార్

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవల బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం ప్రభుత్వం రూ. 919.13 కోట్లను విడుదల చేసినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో భాగంగా ఈ నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన వివరించారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 785 ప్రైవేట్ ఆసుపత్రులకు ఈ నిధులు అందాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రైవేట్ ఆసుపత్రులకు మొత్తం రూ. 5,556 కోట్లను చెల్లించామని, బకాయిల చెల్లింపుల హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించిన నివేదికను ట్రస్టు సీఈఓ చక్రధరబాబు మంత్రికి అందజేశారు.

# పంచాయతీరాజ్ శాఖను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దుదాం

అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ విధానంతో పారదర్శకంగా పన్నులు వసూళ్లు చేసిందని చెప్పారు. పంచాయతీలు ఆదాయ వనరులు మరింత పెంచుకొని ముందుకు సాగాలని, ఇదే రీతిలో సమష్టి కృషిని కొనసాగించి వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఆ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇటీవల పంచాయతీరాజ్ శాఖ ప్రగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటులో భాగంగా తీసుకొచ్చిన స్వచ్ఛరథాల విధానం మంచి ఫలితాలను ఇస్తోంది. స్వచ్ఛందంగా ప్రజలు రథాల వద్దకు వచ్చి పొడి వ్యర్థాలను ఇచ్చి, నిత్యావసరాలను తీసుకెళ్లడం బాగుంది. దీన్ని ప్రతి నియోజకవర్గంలోనూ అమలు చేస్తున్నాం. ఈ విధానాన్ని మరింత విస్తరించేలా ఆలోచన చేయండి. దీంతోపాటు గ్రీన్ షాప్ పేరుతో తిరుపతి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చిన విధానాన్ని మరింత విస్తరించి, రాష్ట్రమంతటా అమలు చేయాలి. స్వచ్ఛరథాల ద్వారా ఏప్రిల్ నెలలో 18.86 లక్షల కేజీల చెత్తను సేకరించాం. ఆ వ్యర్థాల విలువ రూ. 3 కోట్ల వరకు ఉంటుంది. గ్రీన్ షాపులను ఇదే స్ఫూర్తితో ప్రజలకు దగ్గర చేయాలి. పొడి వ్యర్థాలను గ్రీన్ షాపుల్లో ఇస్తే, ప్రజలు నిత్యావసరాలను తీసుకెళ్లొచ్చని విస్తృత ప్రచారం కల్పించండి. తద్వారా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచండిరోడ్లు పూర్తి చేయడానికి నిర్దుష్ట సమయంపంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులు నిర్దుష్ట సమయంలో నాణ్యతతో పూర్తయ్యేలా చూడండి. రోడ్ల నిర్మాణం, పనుల పురోగతి ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ప్రత్యేకమైన డ్యాష్ బోర్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి. రోడ్ల నిర్మాణ పనులను అధికారులు బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి పని మొదలుపెట్టే ముందు కచ్చితంగా ఎప్పటిలోగా పూర్తి చేస్తామనేది సమయం పెట్టుకోండి. ప్రజల వినతుల ద్వారా వచ్చే ప్రతి రోడ్డు పని చక్కగా జరగాలి. ప్రజలకు శాఖ తరఫు నుంచి పూర్తి జవాబుదారీ తనం కనిపించాలి. రోడ్ల విషయంలో నాణ్యతకు పెద్దపీట వేయాలి. నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలనలు ఉంటేనే రోడ్ల పరిస్థితి అర్థం అవుతుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి" అని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ,



## స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

### యనమల దివ్య ఎమ్మెల్యే

**కోటనందూరు,మే 19, వజ్రభారతి:** స్వర్ణకారులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య హామీ ఇచ్చారు.బంగారం కొనుగోళ్ళు తగ్గింపు వల్ల తమ ఉపాధికి ఇబ్బందులు ఉన్నాయని ఇప్పటికే జ్యూయలరీ రంగంలో కార్పోరేట్ సంస్థలు తిష్ఠ వేసాయని ఫలితంగా తమ వృత్తి సన్నగిల్లిందని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కాకినాడ జిల్లా తుని పట్టణంలో స్వర్ణకారులు బంద్ పాటించారు. అనంతరం తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వెళ్ళిన స్వర్ణకారులు తమ సమస్యలపై ఇచ్చిన వినతి పత్రంపై ఎమ్మెల్యే యనమల దివ్య సానుకూలంగా స్పందించారు.ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లంక శ్రీను,నెల్లిపూడి బ్రహ్మాజీ,గౌరోజు పల్లయ్య,లక్కోజు శ్రీను,ఉప్పురాపల్లి సత్తిబాబు, పెదపూడి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం ఆధ్వర్యంలో సుందరయ్య కు ఘన నివాళి

### తాళ్లపూడి లో 41 వ వర్ధంతి కార్యక్రమం



**తాళ్లపూడి, వజ్ర భారతి మే 19:** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మంగళవారం తాళ్లపూడిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు సుంకర వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందరబాబు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య కార్మిక వర్గానికి ఎనలేని సేవలు అందించారని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ తన ఆస్తిని పేదలకు పంచి ఒక సామాన్య మానవుడులా జీవించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ ఉపాధి,విద్య, వైద్యం పాలక ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏ వరప్రసాద్, నక్క సుబ్రహ్మణ్యం, గోళ్ళ సత్యనారాయణ, గుంటి రాజేష్, రెడ్ల వీర్రాజు, మాదబోయిన సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పై వైసీపీ వినూత్న నిరసన



**పాలకొల్లు, (వజ్ర భారతి న్యూస్) మే 19:** నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ రెట్లు కు నిరసన గా వైసిపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల బండిని తోసుకుంటూ వచ్చి నిరసన తెలిపారు. ఎడ్ల బండి మోటర్ సైకిల్ ను ఉంచి సామాన్యుడు పెంచిన పెట్రోల్ డీజిల్ పై ఏవిధంగా ఇబ్బంది పడుతున్నాడు తెలియజేశారు. ఎడ్ల బండి కాడి మోస్తూ వినూత్న నిరసన తెలియ చేస్తూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా దేశంలో ఎక్కడా లేని విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే పెరిగిపోయాయని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల గోపి మాట్లాడుతూ పెరిగిన పెట్రోలు డీజిల్ ధరలు వల్ల నిత్యవసర వస్తువు సరుకులు ధరలు పెరిగి సామాన్య ప్రజలకు పెనుబారంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి యడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు, జడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కర్ర జయ సరిత, పట్టణ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావ మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్ సంఖ్యలో వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు వేట నిషేధ భృతిని అందించిన ఎమ్మెల్యే దివ్య





**కోటనందూరు,మే 19, వజ్రభారతి:** మత్స్యకారుల ఆర్థిక ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.చేపల వేట నిషేధ కాలంలో ఉపాధి కరువైన గంగపుత్రుల కోసం కూటమి ప్రభుత్వం మత్స్య కారుల సేవలో.. పథకం ద్వారా ఆర్థిక చేయూతలో భాగంగా ఇవాళ కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో నిషేధ భృతి పంపిణి కార్యక్రమం జరిగింది.తొండంగి మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య హాజరయ్యారు.తుని ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ సిహెచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో తొండంగి మండలంలోని 2547 మంది మత్స్య కారులకు వేట నిషేధ భృతి కింద ఒక్కొక్కరికీ 20 వేలు చొప్పున మొత్తం 5 కోట్ల 79 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే యనమల దివ్య మత్స్య కారులకు అందజేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపల వేట విరామ సమయంలో భృతి అందచేయడంతో పాటు గంగపుత్రుల సంక్షేమం కోసం అనేక రాయితీలను అందజేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో చొక్కా కాశీ, చొక్కా మహంకాళి,బడే మంగ, చొక్కా జగన్నాధం,కోడా రమణ,ముత్తి మహేష్,ఎరిపల్లి కాశీ రావు, బెరుకు అప్పలరాజు,గరికిన లోవ రాజు,తిత్తి ఏడుకొండలు,చవ్వాకుల దేవుడు, చొక్కా మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధరల భారం తగ్గించాలి సిపిఎం డిమాండ్

### జీలుగుమిల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ మే 19:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళ వారం జీలుగుమిల్లిలో రాస్తారోకో నిర్వహించారు.ఎరువులపై సబ్సిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని, పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఎరువుల బిల్లును ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడంతో పాటు యూరియా కొరత పేరుతో రైతులకు అవసరం లేని ఎరువులు, మందులు బలవం తంగా విక్రయించరాదన్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.లింగరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచేలా ఉన్నాయని విమర్శించారు. చీటికిమాటికి ఎరువుల ధరలు పెరగడంతో రైతులపై పెట్టుబడి భారం పెరుగుతోందని తెలిపారు.ఇప్పటికే వ్యవసాయం నుంచి రైతులు దూరమవుతున్న పరిస్థితుల్లో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న అప్పులు, పెట్టుబడులను భరించలేక రైతులు ఆత్మహత్యలు లేదా వలసలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదలతో ట్రాక్టర్లు, వరి కోత యంత్రాల నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగాయని అన్నారు.సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ సిరిబత్తుల సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు, రైతు సంఘం నాయకులు జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక ప్రక్క వేసవి తాపం, మరో వైపు నీటి ఎద్దడి

### వేగేశ్వర పురం ఎస్సి ఏరియా లో ప్రజల ఇబ్బందులు.

### త్రాగునీటి కష్టాలు తీర్చండని అధికారులకు విన్నపం





**తాళ్లపూడి, వజ్ర భారతి మే 19:** వేసవి లో నీటి ఎద్దడి రాకూడదని, ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించినా, గ్రామాల్లో ఆ పరిస్థితులు కానరావడం లేదు. నీటి ఎద్దడి మాట తలెత్తుతునే ఉంది. ఈ కోవకు చెంది వేగేశ్వరపురం గ్రామం లో ఎస్సి ఏరియాలో ప్రజలు చెబుతున్న ప్రకారం నేటికి మూడు రోజులుగా పంచాయతీ వాటర్ సరఫరా జరగటం లేదని పిర్యాదు. మందు వేసవి లో నీళ్లు కోసం వేరే ప్రాంతం లోని కుళాయిలు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ కార్యదర్శి రామలక్ష్మి వెల్లడిస్తున్న దాని బట్టి మోటార్ కాలిపోయింది, వేరే మోటర్ లేదు. అధికారులు, ప్రత్యేకాధికారులు ఆపై సమీక్షలు, జరుగుతున్నా ప్రతి పంచాయతీకి ఉండాల్సిన అదనపు మోటార్ ఇక్కడ లేక పోవడం శోచనీయం. పాడైన మోటార్ స్థానే వేరే మోటార్ వేయిస్తున్నాం అని సచివాలయ కార్యదర్శి వెల్లడించారు. ఎస్సి ఏరియా పై చిన్న చూపే తమ ఎస్సి ఏరియా పై ఎప్పటినుంచో పాలకులు పట్టించుకోని పరిస్థితి ఉందని, నీటి విషయం ఇలా ఉంటే, డ్రైన్ లో మురికి బయట పోయే మార్గమే లేదని, మురికి చెంతనే తాము నివసిస్తున్నామని గత ప్రభుత్వంలోనే కాదు ప్రస్తుత ప్రభుత్వం లోను ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

## మండలంలో యదేశ్చ గా మట్టి మాఫియా

### మీడియా అండ మాకుంది అంటూ అక్రమంగా మట్టి తరలింపు



**తాళ్లపూడి, వజ్ర భారతి మే 19:** తాళ్లపూడి మండలం లో మట్టి మాఫియా కార్యకలాపాలు జోరు చేసాయి. నిన్న మొన్నటి వరకు ప్రభుత్వ పనులకు మట్టి తొలుతున్నాం అంటూ ఎర్ర గ్రావెల్ జోరుగా తరలించారు. తాజాగా ఇటుక బట్టీలు కు నల్ల మట్టిని యదేశ్చ గా తరలించటం ప్రారంభించారు. గోపాలపురం మండలం భీమోలు చెరువు లో మట్టి ప్రతి ఏడాది తవ్వు తూనే వుంటారు, బట్టిలకు తరలిస్తూనే వుంటారు. మట్టి తరలించాలంటే కనీస నిబంధనలు పాటించాల్సి ఉండగా, నల్ల మట్టి రవాణా తమ జీవన హక్కు అంటూ ఇటుకబట్టీలు యజమానులు రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టి తరలిస్తున్నారు. జిల్లాలో మట్టి రవాణాలో అనేక సంఘటనలు వివాదంగా మారిన నేపథ్యం లో ఈ ప్రాంతం లో మట్టి రవాణా అనేక చర్చనీయాంశం గా మారింది. నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే ప్రతి విషయానికి నాయకులో, అధికారులో అండగా ఉండటం సర్వసాధారణం. తాళ్లపూడి మండలం లో మీడియా అండ మాకుంది, మీకు అభ్యన్తరం ఏమిటి? అనే విమర్శలు వస్తున్నాయని ఓ అధికారి వాపోవటం విశేషం.

## మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**వీరవాసరం, వజ్రభారతి, మే 19,సర్వేశ్వరరావు. కే:** వీరవాసరం కాపు సర్వీస్ క్లబ్ మరియు కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ వారిచే ఉచిత క్యాంప్ మంగళవారం నిర్వహించడమైనది. శిబిరాన్ని యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ముచ్చర్ల సంజయ్, పెనుమాక రామ్మోహన్, రీజనల్ కోఆర్డినేటర్ రావూరి అప్పారావు, గవర్నర్ రామ్మోహన్ లు శిబిరాన్ని ప్రారంభించారు, వీరవాసరం కాపు సర్వీస్ క్లబ్ మరియు కాపు వనిత క్లబ్ చేసే సేవ కార్యక్రమాల గురించి ప్రశంసించారు మెగా మెడికల్ క్యాంపుకు 149 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ హృదయ మనోజ్, నిహారిక, మనోజ్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కాపు సర్వీస్ అధ్యక్షులు, కళా పరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, దుర్గాప్రసాద్, నాగేంద్ర, కాపు వనిత క్లబ్ అధ్యక్షురాలు, లక్ష్మీ కళ్యాణి, సెక్రటరీ కామిశెట్టి విజయలక్ష్మి, ట్రెసరర్ కుంచె వేణు, అల్లంశెట్టి అన్నపూర్ణ, మల్లిపూడి అరుణ, మోటుపల్లి రాజేశ్వరి, వలవల ఝాన్సీ, పాలకొల్లు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ యర్రంశెట్టి వెంకటరత్నం, వీరవాసరం మండల వైస్ ప్రెసిడెంట్ అడ్డాల రాము, కే వి ల్,తదితరులు పాల్గొన్నారు.



## కాళీ బిందెలతో వైసిపి నిరసన

**పాలకొల్లు, (వజ్ర భారతి న్యూస్) :**మే 19 వైయస్సార్సీపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ పార్థసారధికి మంచినీటిపై వినతిపత్రం సమర్పించారు, పట్టణములో మంచి నీళ్లు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తూ వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు కర్ర జయ స రిత ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయం ఎదురుగా నేలపై కూర్చుని మహిళలు నిరసన తెలిపారు, ఈ సందర్భంగా జయ సరిత మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు వాటర్ వర్క్స్ ద్వారా ఇచ్చే ఒక పూట నీళ్ళు సమయానికి రావడం లేదని త్రాగునీటికి చాలా ఇబ్బందిగా మారింది అని దీనివల్ల గృహిణులు నాన్న అగచాట్లు పడుతున్నామని కమిషనర్ని నీల తీశారు, ఈ కార్యక్రమంలో పాలకులు వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, మాజీ ఎస్సీ కమిషన్ నెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ, పాలకొల్లు జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జేఏసీ కార్యవర్గ సమావేశం





**పాలకొల్లు (వజ్ర భారతి) న్యూస్: మే19** పశ్చిమగోదావరి జిల్లా నాయిబ్రాహ్మణ పాలకొల్లు పట్టణము నందు వారి సంఘ భవనంలో నిర్వహించడం జరిగింది. ముందుగా పాలకొల్లు లెజెండ్ కణితి సూరిగారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.జేఏసీ ప్రధాన కార్యదర్శి గా కొండేటి పోసిబాబు తో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సమావేశం లో నాయిబ్రాహ్మణలు ఎదురుకుంటున్న వివిధ సమస్యల గురించి చర్చింటం జరిగింది. ఈకార్యక్రమంలో పాలకొల్లు పట్టణ నాయిబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఉప్పలపు పెద్దిరాజు

**జేఏసీ అధ్యక్షులు :** పట్నాల గణపతి గౌరవఅధ్యక్షులు పిప్పళ్ళ ప్రసాద్ ,మల్లువలస సత్యనారాయణ యువజన అధ్యక్షులు: కోడూరి రామకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాడ సూర్యనారాయణ

**జేఏసీ కన్వీనర్ :** చీపురుపల్లి చిన్ని

**ఉపాధ్యక్షులు :** మల్లువలస అప్పారావు జామి శ్రీను పట్నాల అప్పారావు ,గుడపువలస వేణు , గంధ్రేటి ప్రభాకర్ , తాడితురి సత్యనారాయణ , ముత్యాలపల్లి రాంబాబు , బుడుమూరి వెంకట్ , తీడ బాబీ పాలకొల్లు పట్టణ నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం.డి.ఎస్ తో ప్రధాన పంటల్లో దిగుబడులు

### వ్యవసాయ అధికారి పి. గాంధీ





**శంకవరం వజ్రభారతి ప్రతినిధి.ముఖే.వీరబాబు మే :- 19 :** పి.ఎం.డి.ఎస్ ప్రక్రియతో రైతులకు ప్రధాన పంటల్లో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు. జి కొత్తపల్లి, వి వెంకటాపురం గ్రామాల్లో ఈ ప్రక్రియలో ఉన్న సాగును పరిశీలించి ఈ ప్రక్రియతో రైతులకు ప్రధాన పంటలైన వరి,ఉద్యాన పంటలలో అధిక ఆదాయంతోపాటు నేల సారం పెరిగి ,తేమ శాతాన్ని,జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవచ్చని,పశువులకు నాణ్యమైన పశుగ్రాసాన్ని పొందవచ్చని, నేల కోతను అరికట్టవచ్చని ,ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రధాన పంటను కాపాడ వచ్చని వివరించారు. పీ.ఎం.డి.ఎస్ విత్తనాల కొరకు ఆయా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని ,ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. అనంతరం నూర్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు కొనుగోలు నాణ్యతా ప్రమాణాల గూర్చి వివరించారు. వ్యవసాయ సహాయకుడు క్రాంతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లోలాక్షి ,అప్పన్నబాబు,రైతులు పాల్గొన్నారు.

# పాలకొల్లు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు పర్యటన







**పాలకొల్లు (వజ్ర భారతి న్యూస్) మే 19:** రూ. 12 కోట్ల 90 లక్షలు సాధారణ నిధులతో పాలకొల్లు నియోజకవర్గ, పాలకొల్లు మండలం లోని పాలకొల్లు పట్టణం, శివదేవుని చిక్కాల, పూలపల్లి గ్రామాలలో సిసి , బి. టి రోడ్లు ( మూడు ఆర్ అండ్ బి పనులు ) నిర్మాణ పలు అభివృద్ధి పనులకు మంగళవారం రాష్ట్ర రహదారులు, భవనములు మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు శాఖామాత్యులు బిసి జనార్దన్ రెడ్డి , రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా. నిమ్మల రామానాయుడు కలిసి శిలాఫలాకానికి శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. మంత్రులకు స్థానికనాయకులు ఇరువురు మంత్రులకు జోడేడ్ల కొండపల్లి బొమ్మను బహుకరించ్చారు .

**సాధారణ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

లిలిలిరూ. 5 కోట్ల 90 లక్షల తో పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల నుండి తిళ్ళపూడి పోవు రహదారి వరకు సిసి రోడ్డు మరియు బి.టి రోడ్డు నిర్మాణ పనులు. రూ. 3 కోట్ల తో పూలపల్లి నుండి పాలకొల్లు వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన. రూ. 4 కోట్ల రూపాయలతో పాలకొల్లు పట్టణం లో బ్రాడిపేట బైపాస్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. పెట్రోల్, డీజిల్ కొరత నేపథ్యంలో శివదేవుని చిక్కాల గ్రామం నుంచి పాలకొల్లు పట్టణ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బైకులపై ఇరువురు మంత్రులు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైనారు.పాలకొల్లు పట్టణంలో దేశాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ దాసిరాజు, ఆర్ అండ్ బి ఎస్ ఇ, మండల రెవిన్యూ అధికారి వై. దుర్గా కిషోర్, డి ఇ, ఎ ఇ, డిప్యూటీ యం పి డి ఓ టి. మూర్తి బోస్, ఎ పి యం ఆచారి, పెద్దఎత్తున డ్వాక్రా మహిళలు, టిడిపి నాయకులు అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దాం

**సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా చీరవల్లి, కొత్తూరు,కివ్వాక గ్రామాల్లో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ**



**వజ్ర భారతి కుకునూరు, మే 19:** పీడిత ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు పిలుపుని చ్చారు. మంగళవారం నాడు భారత కమ్యూనిస్టు ఉద్యమ మహానేత, కార్మిక--రైతాంగ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ కుక్కునూరుమండల కమిటీ ఆధ్వర్యంలో చీరవల్లి, కొత్తూరు, కివ్వాక గ్రామాలలో సభలు నిర్వహించి ఉపాధి కూలీల కు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ సుందరయ్య సామ్రాజ్యవాదం, భూస్వామ్యవాదం, పెట్టుబడిదారీ దోపిడీలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడని అన్నారు. కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం మతోన్మాద శక్తులు ప్రజల ఐక్యతను ధ్వంసం చేస్తూ కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో సుందరయ్య గారి ఆలోచనలు, విలువలు, ఉద్యమ పంథా మరింత ప్రాసంగికంగా మారాయని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పటికీ సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన నాయకుడిగా సుందరయ్య ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. పదవులను అధికారం కోసం కాదు, ప్రజాసేవ కోసం ఉపయోగించాలని కమ్యూనిస్టు నీతిని చూపించారని, ఓటును ఆయుధంగా, పదవిని ప్రజా పోరాట సాధనంగా భావించారని అన్నారు. కుల చిహ్నాలను విసర్జించడం నుంచి మూఢనమ్మకాలపై పోరాటం వరకు వ్యక్తిగత జీవితంలోనూ సామాజిక సమానత్వాన్ని ఆచరించిన మహానేత సుందరయ్య అని కొనియాడారు. నేటి ప్రజా ప్రతినిధులు విలాసవంతమైన జీవితం, పదవుల కోసం రాజకీయాలు చేసే పరిస్థితి నెలకొన్నదని, అలాంటి వారు సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలపై పోరాడే నాయకత్వమే సమాజానికి అవసరమని, సుందరయ్య చూపిన మార్గమే నిజమైన ప్రజాసేవకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోట మోహన్ రావు, కోట రామలక్ష్మి, సరియం హరినాద్, సోడే సత్యవతి, సోడే బాలరాజు, దుర్గ భవాని, యర్నం దేవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం, ఉపాధి హామీ మెట్లు పత్తి వెంకన్న బాబు,సరియం ప్రియాంక, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## కోటనందూరు పోలీస్ స్టేషన్ లో "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర"

**కోటనందూరు,మే19, వజ్రభారతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం ఈరోజు ఉదయం కోటనందూరు పోలీస్ స్టేషన్ వద్ద పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోటనందూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పోలీసు అధికారులు సూచించారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**వీరవాసరం,వజ్ర భారతి, మే 19 ,(సర్వేశ్వరరావు కే):** వీరవాసరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యల పట్ల తక్షణ స్పందించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరువ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పలు అభివృద్ధి పథకాలకు తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, డిప్యూటీ తాహసిల్దార్ సుబ్బారావు, డి సి చైర్మన్ ఆకుల లీలా కృష్ణ, ఎంపీటీసీలు, నీటి సంఘం అధ్యక్షులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలోనే ఎస్సీలపై దౌర్జన్యాలు

### అనేక అక్రమాలు

### దౌర్జన్యాలతో పాలనజిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబు

### డ్రైవర్ సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులు అర్పించిన తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు, వజ్రభారతి, మే 19:** వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఎస్సీలపై అన్యాయాలతో అనేక అక్రమాలకు పాల్పడి దౌర్జన్యకాండ, హత్యా రాజకీయాలతో నిర్వహించారని జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా సాయిబాబు విమర్శించారు. మంగళవారం తణుకు కూటమి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత సుబ్రహ్మణ్యం చిత్రపటానికి తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసిపి ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అత్యంత దారుణంగా హింసించి హత్య చేసి అతని శవాన్ని ఇంటికి పార్సిల్ చేశారని గుర్తు చేశారు. దళిత డాక్టర్ సుధాకర్ కోవిడ్ సమయంలో ఆనాటి వైసిపి ప్రభుత్వంలో మాస్క్ సరఫరా చేయలేకపోతున్నారని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్‌ను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయించి పిచ్చోడిగా ముద్ర వేసి బహిరంగ వేధింపులకు గురిచేసి అంతమొందించారని ఆరోపించారు. వైసిపి పానలో ప్రశ్నించిన దళితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో వేధించారని అనేకమంది దళిత నాయకులను కక్షపూరితంగా వేధించి హత్య రాజకీయాలు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన దౌర్జన్యాలు, మారణకాండపై దళిత సోదరులకు తెలిసేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించి ప్రచారం నిర్వహించను న్నామన్నారు. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పితాని మోహన్, తణుకు ఏఎంసి చైర్మన్ కొండేటి శివ, టిడిపి నాయకులు కలిసితి దయానందమూర్తి, కొల్లి అప్పారావు, దిడ్ల రవికుమార్, మల్లిపూడి ప్రసాద్, నత్తా చంద్రశేఖర్, ఉప్పల పండు, ముప్పిడి నరసింహామూర్తి పాల్గొన్నారు.





## కాంగ్రెస్ గూటికి ఉమ్మడి వెంకట్రావు



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,19:-** భారతీయ జనతా పార్టీలో జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేసిన ఉమ్మడి వెంకట్రావు ఇటీవల పార్టీకి గుడ్ బై చెప్పారు.ఈ నేపథ్యంలో మంగళవారం విజయవాడ కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు.2019లో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వెంకట్రావు పార్టీలో పలు కీలక పదవులను అలంకరించి ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బరిలో దిగారు.తధానంతరం రాజకీయ పరిణామాలు దృశ్య కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో పనిచేశారు.వ్యక్తిగత కారణాలు దృశ్య ఇటీవల భాజపాను వీడాల్సి వచ్చింది.కాగా మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు మల్లిపూడి మంగపతి పల్లంరాజు ప్రోత్సాహంతో మళ్లీ తన సొంత గూటికి చేరినట్లు చెప్పారు.ఆయనతోపాటు నియోజకవర్గాల్లోనే రౌతులపూడి మండలం కోట శ్రీను,రామగుర్తి సూర్యనారాయణ,యనమల రాజా,దంత శెట్టి చంద్రశేఖరు,గోన్ ఆఫ్ శ్రీనివాస్,యనమల కిరణ్,ఈ పి రమణ తదితరులను వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ అందువలన కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ఇంచార్జ్ గణేష్ యాదవ్,జాయింట్ సెక్రెటరీ పాలక్ వర్మ, పీసీసీ కాకినాడ అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు,పెద్దాపురం ఇంచార్జ్ మరకల సూరిబాబు తదితరులు ఉన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ



**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,మే,19:** ఏలేశ్వరం మండలం ఏలేశ్వరంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో బాలాజీ చౌక్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు చెక్కల రాజకుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర పోరాటంలో సుందరయ్య గారు విప్లవ ఉద్యమ నేతగా విశేష సేవలు అందించారని అన్నారు. ఆయన ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని, తమ హక్కుల సాధన కోసం పోరాటాల దిశగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, మేధావులు, యువకులు సుందరయ్య సేవలను గుర్తుంచుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు.సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 19న సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఏలేశ్వరం వ్యాపారస్తులు, నగర పంచాయతీ ప్రజల ఆర్థిక సహకారంతో మండుటెండలో ప్రజలకు మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్లా రాంబాబు, టి. అంజయ్య, ఆదర్శ భవన నిర్మాణ సంఘం నాయకులు అడప శివప్రసాద్, నాగేశ్వరరావు, మహిళా సంఘం నాయకులు కొల్లు సుశీల, బల్ల వెంకటలక్ష్మి, నడిపల్లి సత్యవతి, కోణాల సత్యవతి, తాపీ మేస్త్రి సంఘం నాయకులు శంకర్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## దేవుడిని రాజకీయాల్లోకి లాగడం బాధాకరం: వైఎస్ అవినాశ్ రెడ్డి

**బోడపాడులో ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను అడ్డుకుంటున్నారన్న అవినాశ్**

**వైసీపీ నేతలను పీఎస్ చుట్టూ తిప్పుకుంటూ వేధిస్తున్నారని మండిపాటు**

**దేవుడితో పెట్టుకుంటే నాశనం అవుతారని వ్యాఖ్య**



ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం బోడపాడు గ్రామంలో ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బోడపాడు గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతున్న ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను, సాంస్కృతిక ప్రదర్శనలను కూటమి ప్రభుత్వం పోలీసులు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని అడ్డుకుంటోందని ఆరోపించారు. గ్రామంలోని వైసీపీ నాయకులను వారం రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటూ వేధిస్తున్నారని మండిపడ్డారు. దేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగడం బాధాకరమని, దేవుడితో పెట్టుకుంటే నాశనం అవుతారని కూటమి నేతలు గ్రహించాలని హితవు పలికారు. భవిష్యత్తులో ప్రతి విషయానికి కూటమి నాయకులు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని అవినాశ్ రెడ్డి హెచ్చరించారు.





# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ గర్వకారణం

### ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

### విద్యార్థులు, తల్లిదండ్రులతో ఎమ్మెల్యే , కృష్ణ తులసి ఆత్మీయ విందు

**తణుకు, వజ్రభారతి, మే 19:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రతిభ కనబరచడం ఎంతో గర్వకారణమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇటీవల విడుదలైన 2026 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన "ప్రతిభ పురస్కారాల" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మరియు కృష్ణ తులసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. విద్యార్థుల విజయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.

**విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ విద్య, నాణ్యమైన బోధనపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగానే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.

**తణుకు నియోజకవర్గం ఉత్తీర్ణతలో ప్రత్యేక గుర్తింపు**

రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం 73% కాగా, జిల్లా సగటు 77.23%గా నమోదైన నేపథ్యంలో తణుకు నియోజకవర్గం 81% ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. నియోజకవర్గంలోని మొత్తం 30 పాఠశాలల నుంచి 1635 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 1277 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ**

**ఇరగవరం మండలం**
- శీలబోయిన దివ్యసాయిశ్రీ -- 589
- మారిశెట్టి శ్రీమహాలక్ష్మి -- 579
- కరెల్ల దీక్షిత -- 578

**అత్తిలి మండలం**
- కె. తన్మయిరెడ్డి -- 588
- ఆర్. దివ్యశ్రీ -- 583
- వాక్యశ్రీ -- 583
- గ్లోరీ అక్షర -- 583
- బి. దివ్యమంజు -- 573

**తణుకు పట్టణం**
- కె. దివ్యహాసిని -- 588
- ఎం.డి. ఫాతిమా -- 580
- కె. గణేష్ -- 579

**తణుకు మండలం**
- మిరియాల యశ్వంత్ -- 575
- తాడిశెట్టి తేజశ్రీవినయ్ -- 574
- తుమ్మల దీప్తి గౌరిప్రియ -- 573

**ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ**
- ప్రత్తి బాల సత్య హరిణి -- 596
- కదలి లాస్య -- 596
- చోళ్ల హెప్సీబాయ్ -- 595
- కోటిపల్లి లహరి -- 593
- బోళ్ల హరిసింధుజ -- 593
- పసుపులేటి అక్షయశ్రీ కార్తీక -- 593
- లి పి. నిత్యశ్రీ -- 593





# ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు: జిల్లా వ్యవసాయ అధికారి

### అధిక మొత్తంలో యూరియా విక్రయాలపై తనిఖీ..నిబంధనలు ఉల్లంఘించిన డీలర్ లైసెన్స్ సస్పెన్షన్

### మండలంలో ఫెర్టిలైజర్స్ డ పెస్టిసైడ్స్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**వజ్ర భారతి, కుక్కునూరు,మే 19 :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు 2025 మరియు 2026 సంవత్సరాల ఏప్రిల్ నెలలలో నమోదైన యూరియా విక్రయాల వ్యత్యాసాలను పరిశీలిస్తూ, ఏలూరు జిల్లాలోని 50 మంది ఎరువుల డీలర్ల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించ బడుతున్నాయి. ఈ క్రమంలో రమేష్ ఫెర్టిలైజర్స్ ڈ పెస్టిసైడ్స్ దుకాణం రికార్డులను పరిశీలించగా, గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 60 యూరియా బస్తాలు మాత్రమే విక్రయించగా, ప్రస్తుత సంవత్సరం అదే నెలలో 1,552 బస్తాల విక్రయాలు ఈ-పాస్ యంత్రంలో నమోదైనట్లు గుర్తించారు.విచారణలో భాగంగా, గత మార్చి నెలలో జరిగిన కొన్ని విక్రయాలను ఏప్రిల్ నెలలో ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయడం వల్ల విక్రయాల సంఖ్య అధికంగా నమోదైనట్లు తేలింది. అదేవిధంగా, ఏప్రిల్ నెలలో విక్రయించిన 580



యూరియా బస్తాలను స్థానిక రైతులైన అబ్బులు చౌదరి, సంతోష్ రెడ్డి, నరుకుళ్ల నరసింహారావు మరియు రమణా రెడ్డి తదుపరి పంట సీజన్ అవసరాల కోసం కొనుగోలు చేసి నిల్వ ఉంచినట్లు వారి నివాసాల వద్ద నిర్వహించిన తనిఖీల ద్వారా నిర్ధారించారు.అధిక పరిమాణంలో యూరియా విక్రయించిన అంశంపై రమేష్ ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ యాజమాన్యానికి సంజాయిషీ నోటీసు జారీ చేయడంతో పాటు, ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు , 1985 నిబంధనలను ఉల్లంఘించినందుకు వారి లైసెన్సును సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు తమ వాస్తవ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని, అవసరమైన సీజన్‌లోనే ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. ముందస్తుగా అధిక పరిమాణంలో ఎరువులను నిల్వ చేసుకోవడం వల్ల అవసరమైన సమయంలో ఇతర రైతులకు ఎరువుల కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.భవిష్యత్తులో కూడా యూరియా లేదా డీఏపీ ఎరువులను అనవసరంగా నిల్వ ఉంచినట్లు గుర్తించిన రైతులపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం యూరియా మరియు డీఏపీ ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నందున, జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు, 1985 ప్రకారం మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు.



# నేటి యువతకు పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శం

**నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటుచేసిన 41వ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి**

**సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు**

**మెదక్ జిల్లా నర్సాపూర్, మే19 ( వజ్ర భారతి న్యూస్):** భారత కమ్యూనిస్టు ఉద్యమ మహానేత, ప్రజా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ సుందరయ్య జీవితాంతం పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.సామాజిక సమానత్వం, శ్రమజీవుల సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు నేటి తరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మరింత ఉందని అన్నారు. సుందరయ్య జీవితాంతం పేద ప్రజల హక్కుల కోసం, సమాన సమాజ నిర్మాణం కోసం ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువత సుందరయ్య త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాఘభూషణం, కుమార్, చందర్, రాములు, ఎల్లయ్య, కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు .

# తారా కళాశాలలో మొదటి దశ అడ్మిషన్ లు ప్రారంభం

**తారా కళాశాల ప్రొఫెసర్ ప్రిన్సిపాల్ ప్రవీణ**



**సంగారెడ్డి,మే19 వజ్ర భారతి న్యూస్, రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల లో మొదటి దశలో కేటాయించిన సీట్లకు అడ్మిషన్లు జరుగుచున్నయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు.తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్త్ ద్వారా మొదటి దశ లో సీటు వచ్చిన విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్లో మీ సమీపములోని మీ సేవ కేంద్రాల ద్వారా గాని, ఆన్లైన్ సెంటర్లలో గాని సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని ,అప్పుడే మీ సీటు రిజర్వ్ అవుతుందని ప్రిన్సిపల్ తెలిపినారు. ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవడానికి ఈనెల 23వ, తేదీ వరకు అవకాశం ఉందని, కళాశాలలో సీటు వచ్చినటువంటి విద్యార్థులు తప్పనిసరిగా 23 లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా దోస్త్ రెండవ దశ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునేవారు కళాశాలలోని ఏఐడీపీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కోర్సులలో చేరే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపినారు.కళాశాలలో బీకాంలో బీ.కాం. హెచ్.ఆర్; బీ.కాం. బి.ఎఫ్.ఎస్.ఐ; బి.బి. ఏ. రిటైలింగ్; బి ఫార్మసీ కోర్సులు ఏడీపీ కోర్సులని, వీటికి అప్లై చేసుకుంటే రెండు సంవత్సరాలు కళాశాలలో చదివి,మూడవ సంవత్సరము సంబంధిత కంపెనీలలో,ఇతర కంపెనీలు గాని ఉద్యోగం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. ఈ కోర్సులలో చేరిన విద్యార్థులు చివరి సంవత్సరం నెలకు 5000 నుండి 10000 రూపాయల వరకు స్టైపండు పొంది అవకాశం ఉందని తెలిపినారు. కావున రెండవ దశ అడ్మిషన్ లకు దరఖాస్తు చేసుకునేవారు పై ఏడిపి కోర్సులతోపాటు కళాశాలలోని ఇతర కోర్సులకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపినారు. దరఖాస్తులు చెయ్యడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతే తారా కళాశాలలోని జిల్లా దోస్త్ సెంటర్ ని సంప్రదించాలని అన్నారు.

## జిన్నారం మున్సిపాలిటీ కార్యాలయానికి మంచినీటి కూలర్లు అందించిన ఎస్ ఆర్ ట్రస్ట్

**మంచినీటి కూలర్ ను ప్రారంభించిన జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి**

**జిన్నారం మున్సిపల్, మే19 వజ్ర భారతి న్యూస్, రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్యాలయ మంచినీటి కూలర్ ను ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసి, జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి కూలర్ ని ప్రారంభించడం జరిగింది, అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగెట్టి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ జిన్నారం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అలాగే కార్యాలయానికి ప్రతినిత్యం ఎంతోమంది ప్రజలు వస్తూ ఉంటారు, కాబట్టి దాహార్తిని తీర్చడానికి ఈ కూలర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ కూలర్ అందించిన ఎస్సార్ ట్రస్ట్ అధినేతలు ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి అలాగే జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కి జిన్నారం మున్సిపల్ ద్వారాప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది , బి జె పి పార్టీ నాయకులు పూడూరు సుకధాకర్ గొర్ల.శ్రీనివాస్ యాదవ్, ఏర్పుల వీరేష్, ప్రవీణ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.



# జిన్నారం,జంగంపేట గ్రామాల భూ బాధితులకు న్యాయం చేయాలి

**మంత్రి డా.గడ్డం వివేక్ వెంకట స్వామికి మెమొరండం సమర్పించిన.... నీలం లత ముదిరాజ్**

**జిన్నారం మున్సిపల్, మే 19 వజ్ర భారతి న్యూస్,రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలంలోని జిన్నారం, జంగంపేట్ గ్రామాల అసైన్డ్ భూ బాధితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు జిన్నారం మున్సిపల్ మహిళా నాయకురాలు నీలం లత, రాష్ట్ర మంత్రి డా.గడ్డం వివేక్ వెంకట్ స్వామి, కి మెమొరాండం సమర్పించారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో జరిగిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నీలం లత మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామితో మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆయంలో జిన్నారం, జంగంపేట,రైతుల నుండి అసైన్డ్ భూములను తీసుకొని, ఇప్పటివరకు బాధిత రైతులకు 600 గజాల భూమి గానీ, తగిన నష్టపరిహారం గానీ అందలేదని తెలిపారు. తమ భూములు కోల్పోయిన అనేక మంది రైతులు ప్రభుత్వ పరమైనటువంటి సంక్షేమ పథకాలు కానీ, ప్రభుత్వపరమైన రైతుబంధు రైతు బీమా లాంటి సంక్షేమ పథకాలు కోల్పోయి, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి తోఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు భూములను కోల్పోయి ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారని పేర్కొన్నారు.



అసైన్డ్ భూ బాధితులకు కనీసం 1000 గజాల భూమి కేటాయించాలని లేదా వారి భూములను తిరిగి వారికి అప్పగించాలని నీలం లత మంత్రి ని కోరారు. అలాగే భూములను ప్రభుత్వానికి ఇవ్వని రైతులకు ప్రభుత్వం ద్వారా ఎటువంటి ఒత్తిడి లేకుండా,ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారు తమ భూములను స్వేచ్ఛగా సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన మంత్రి డా. గడ్డంవివేక్ వెంకటస్వామి, స్పందిస్తూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు,మున్సిపల్ ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అసలు బాధిత రైతులుపాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలి

**రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ఐపీఎస్**



**నర్సాపూర్, మే19 వజ్ర భారతి న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, (బి.మహేందర్):** మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి,పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించిన ఎస్పీ,వాటి దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.కేసుల విచారణను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ,వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించి, ముఖ్య కూడళ్లు ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శు క్రవారం పోలీసు సిబ్బందికి సంబంధించిన సమస్యలను నేరుగా తనను కలిసి వివరించవచ్చని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐ లు జాన్ రెడ్డి, సందీప్ రెడ్డి,ఎసై రంజిత్ రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

# జిన్నారం,జంగంపేట గ్రామాల భూ బాధితులకు న్యాయం చేయాలి

**మంత్రి డా.గడ్డం వివేక్ వెంకట స్వామికి మెమొరండం సమర్పించిన.... పుట్టి భాస్కర్, పోచమ్మల స్వామి**



**జిన్నారం మున్సిపల్, మే 19 వజ్ర భారతి న్యూస్,రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలంలోని జిన్నారం, జంగంపేట్ గ్రామాల అసైన్డ్ భూ బాధితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు జిన్నారం మున్సిపల్ మహిళా నాయకురాలు జిన్నారం మాజీ ఎం.పి.టి.సి. పుట్టి భాస్కర్, దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర నాయకులు పోచమ్మల స్వామి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఎనగండ్ల నరేందర్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నాయకులు సోలక్పల్లి మహేష్, రాష్ట్ర మంత్రి డా.గడ్డం వివేక్ వెంకట్ స్వామి,కి మెమొరాండం సమర్పించారు.సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో జరిగిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర నాయకులు పోచమ్మల స్వామి, మంత్రి డా.గడ్డం వివేక్ వెంకటస్వామితో మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆయంలో జిన్నారం, జంగంపేట,రైతుల నుండి అసైన్డ్ భూములను తీసుకొని, ఇప్పటివరకు బాధిత రైతులకు 600 గజాల భూమి గానీ, తగిన నష్టపరిహారం గానీ అందలేదని తెలిపారు. తమ భూములు కోల్పోయిన అనేక మంది రైతులు ప్రభుత్వ పరమైనటువంటి సంక్షేమ పథకాలు కానీ, ప్రభుత్వపరమైన రైతుబంధు రైతు బీమా లాంటి సంక్షేమ పథకాలు కోల్పోయి, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి తోఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు భూములను కోల్పోయి ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారని పేర్కొన్నారు.అసైన్డ్ భూ బాధితులకు కనీసం 1000 గజాల భూమి కేటాయించాలని లేదా వారి భూములను తిరిగి వారికి అప్పగించాలని పుట్టి భాస్కర్, పోచమ్మద స్వామి, ఎనగండ్ల నరేందర్, సోలక్ మహేష్,మంత్రి ని కోరారు. అలాగే భూములను ప్రభుత్వానికి ఇవ్వని రైతులకు ప్రభుత్వం ద్వారా ఎటువంటి ఒత్తిడి లేకుండా,ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారు తమ భూములను స్వేచ్ఛగా సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన మంత్రి డా. గడ్డంవివేక్ వెంకటస్వామి, స్పందిస్తూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు ,మున్సిపల్ ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అసలు బాధిత రైతులుపాల్గొన్నారు.



# భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

**కుక్కునూరు, వజ్ర భారతి, మే 19:** కుక్కునూరు మండలం రాజీవ్ నగర్ గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై కత్తితో దాడి చేసిన భర్తపై కుక్కునూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడినది. వివరాలు లోకి వెళితే మంగళ వారం ఉదయం సుమారు 08:00 గంటల సమయంలో రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన బట్టి సతీష్ తన భార్య బట్టి నాగమణిపై అనుమానం మరియు కుటుంబ వివాదాల నేపథ్యంలో తీవ్ర ఆగ్రహంతో కత్తితో దాడి చేసినాడు. ఈ ఘటనలో నాగమణికి తల, ముఖం మరియు చేతులపై గాయాలు కాగా, కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దల సహాయంతో ఆమెను రక్షించి రాజీవ్ నగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదుదారు బట్టి శ్రీ హర్షిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుక్కునూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినాము. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము.ప్రజలు కుటుంబ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, హింసాత్మక చర్యలకు పాల్పడవద్దని పోలీసు శాఖ సూచించుచున్నది.



# ఆర్.టి.సి విశ్రాంత ఉద్యోగుల ప్రథమ వార్షికోత్సవం

**పెండింగ్ హామీలు అమలుకు విజ్ఞప్తి**

**ముఖ్య అతిథిగా సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూనవనిత**



**సంగారెడ్డి జిల్లా, మే19 వజ్ర భారతి న్యూస్,స్టేట్ బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి పట్టణంలో జి ఆర్కే ఫంక్షన్ హాలులో విశ్రాంత ఆర్టిసి ఉద్యోగుల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జోనల్ సెక్రెటరీ రాఘవరెడ్డి హాజరై ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ, గతంలో ఉద్యోగులకు ఇచ్చిన పలు హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా కలుగ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగులకు బస్ పాస్‌లు, పీఫ్ రిటైర్మెంట్ అయిన వారికి సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం,పీఫ్ రిటైర్మెంట్ అయిన వారికి పెన్షన్ సౌకర్యం, ఆఫీస్ డ్యూటీలో ఉన్న ఉద్యోగులకు జేన్ రెస్ట్ రూమ్ సౌకర్యం కల్పించాలని కోరారు.తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ ని కోరారు.ఉచిత 10 లక్షల ఆరోగ్య బీమా పథకం ఉన్నందున, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వీటిని తక్షణమే ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకపోతే ఉద్యోగుల తరపున పోరాటం చేస్తామని తెలిపారు.ముఖ్యఅతిథిగా సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత మాట్లాడుతూ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం 200 గజాల భవన నిర్మాణం కోసం టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి,ఇప్పించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న కృషి నీ అభినందించారు. అనంతరం డిపో మేనేజర్ ఉపేందర్ మాట్లాడుతూ మొదటిసారిగా విశ్రాంత ఉద్యోగులు సమావేశం కావడం చాలా సంతోషంగా ఉందని పింఛన్ కూడా సరిగా రాని విశ్రాంతి ఉద్యోగులు ఒక విధంగా బాధగా ఉన్న మీరు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపిన సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్. మెదక్ రీజినల్ అధ్యక్షులు పీరయ్య, మెదక్ రీజినల్ చైర్మన్ పి.ఎస్. నారాయణ,బి.రాజయ్య రాష్ట్ర అధ్యక్షులు, ఎస్.బుచ్చిబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి.మురళీధర్ రాష్ట్ర కార్యదర్శి, ఎం.డి. ఫరూక్ రాష్ట్ర కార్యదర్శి, కే.మూర్తి రాష్ట్ర కార్యదర్శి ఆర్టిసి విశ్రాంత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతులు అందోళనలకు దిగారు

**సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు రోడెక్కారు. నెల రోజులైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలేదని రోడ్డెక్కి నిరసనకు దిగారు. రాయపోల్ మండల పరిధిలోని వీరానగర్ వద్ద, దుబ్బాక మండలం తిమ్మాపూర్ వద్ద, సిద్దిపేట మండలం పుల్లూరు వద్ద రోడ్డుపై బైఠాయించారు. వర్షం పడితే తీరని నష్టం కలుగుతుందని, వెంటనే పంట కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్.

## భూ భారతి పేరిట అసైన్డ్ భూములు కొల్లగొడుతున్న కాంగ్రెస్ నాయకులు


**హైదరాబాద్:** కాంగ్రెస్ నేతలు భూభారతి పేరిట అసైన్డ్ భూమునలను కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ఆరోపించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసైన్డ్ భూముల్లో ఎంపి వేం నరేందర్ రెడ్డి మైనింగ్ చేస్తున్నాడు. 2010లో, 2015లో వేం నరేందర్ రెడ్డి ఎలక్షన్ అఫిడవిట్లో అసైన్డ్ భూములు గురించి ఎక్కడా లేదు.. కాని 2026లోని ఎలక్షన్ అఫిడవిట్లో వాటి వివరాలు ఉన్నాయి. వేం నరేందర్ రెడ్డి భార్య విజయ లక్ష్మి పేరు మీద ఉన్న శ్రీ సాయి కృష్ణ గ్రానైట్స్ కంపెనీ కింద ఈ భూములు ఉన్నాయి. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసైన్డ్ భూముల సర్వే నంబర్, శ్రీ సాయి కృష్ణ గ్రానైట్స్ కంపెనీ ఉన్న భూములు ఒకటే సర్వే నంబర్ కింద ఉన్నాయి. అవి అసైన్డ్ భూములని ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ సంతకాలు కూడా ఉన్నాయి. ఇందులో కచ్చితంగా పాత మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రాత్ర కూడా ఉందని అయన అన్నారు.అందుకే వేం నరేందర్ రెడ్డి రాజ్య సభకి పోతు.. నువ్వు కూడా నా వెంట రా అని కలెక్టర్కి ఢిల్లీలోని తెలంగాణ భవన్లో స్పెషల్ సెక్రటరీ పదవి ఇప్పించాడని అన్నారు.

## హనుమాన్ విగ్రహం ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**హనుమకొండ:** న్యూ శాయంపేటలో ఉద్రిక్తత నెలకొంది. హనుమాన్ విగ్రహాన్ని గుర్తు తెలియను వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలుసుకుని విగ్రహ ధ్వంస స్థలానికి హిందూ సంఘాలు, భక్తులు భారీగా చేరుకున్నారు. న్యూ శాయంపేట ప్రధాన రహదారిపై ధర్నా కు దిగడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. విగ్రహం ధ్వంసం చేసిన వారిపైన కఠినచర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేసారు. హనుమాన్ భక్తులు, బజరంగదళ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్ఆరు.

# జిన్నారం గుమ్మడిదల్ మున్సిపల్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి

- పారిశ్రామిక వాడలో అగ్నిమాపక కేంద్రం • యువతకు క్రికెట్ స్టేడియం, భూ నిర్వాసితులకు స్వంతింటికల సహకారం
- మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తాం
- జిన్నారం నుండి వయా జగంపేట, అన్నారం వరకు రోడ్డు విస్తరణ పనులకు త్వరలో మంజూరి
- రాజకీయాలకతీతంగా అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్
- గుమ్మడిదల్ మున్సిపల్ చైర్మన్ సి.హెచ్.కుమార్ గౌడ్
- డప్పు వాయిద్యాలతో రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి స్వాగతం
- వైభవంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ ఏం నరేందర్ రెడ్డి
- జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిన్నారం మున్సిపల్ కౌన్సిలర్ వడ్డే కృష్ణ


జిన్నారం మున్సిపల్


గుమ్మడిదల మున్సిపల్

**సంగారెడ్డి జిల్లా, మే19 వజ్ర భారతి న్యూస్, రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని పారిశ్రామికవాడలో అగ్నిమాపక కేంద్రం యువతకు క్రికెట్ క్రీడా స్టేడియం గుమ్మడిదల భూ నిర్వాసితులకు ఇండ్ల నిర్మాణ స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి మండలానికి జూనియర్ కాలేజ్ మంజూరి చేయాలని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కోరారు. మంగళవారం మున్సిపల్ అభివృద్ధి కోసం కేటాయించిన 15 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులు చేసి వాటి శిలాఫలకను మున్సిపల్ కేంద్రంలోని గుమ్మడిదల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని స్వాగతం పలికి మున్సిపాలిటీ కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో అన్ని మున్సిపాలిటీలు మండలాలు అభివృద్ధిలో పరుగులెత్తిస్తున్నారని ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీ లో కూడా అభివృద్ధిలో ఎక్కడ కూడా వెనుకాడొద్దని అవసరమైతే ఎమ్మెల్సీ అంజి రెడ్డి నిధుల సహకారంతో మున్సిపల్ను అంగరంగ వైభవంగా అభివృద్ధి చేసుకుందామని సూచించారు మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ కోరిన విధంగా అన్నారం వయా జంగంపేట జిన్నారం వరకు లింక్ రోడ్డును సంబంధిత మంత్రితో మంజూరిని చేయిస్తానని తెలిపారు రాజకీయాలకు అతీతంగా మున్సిపల్ అభివృద్ధి జరుపుకోవాలని అన్నారు. టిజిఐఐసి కార్పొరేషన్ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. భూములు కోల్పోయిన రైతులకు ఇంటి స్థలాలను త్వరలోనే మంజూరి చేయిస్తామని హామీ ఇచ్చారు వివిధ సమస్యలు ఉన్నాయని తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ కు సూచిస్తానని రెవెన్యూపరమైనటువంటి సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. జిన్నారం మున్సిపల్ జిన్నారం మున్సిపల్ కేంద్రంలో15 కోట్ల రూపాయల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది, అనంతరం జిన్నారం, జంగంపేట గ్రామ అసైన్డ్ భూ బాధితుల సమస్యల పరిష్కారానికి జిన్నారం మాజీ ఎంపీటీసీ కుట్టి భాస్కర్, దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర నాయకులు పోచమ్మల స్వామి, మహిళ సంఘాల నాయకురాలు నీలం లత లు మంత్రి వివేక్ వెంకట స్వామికి మెమోరం సమర్పించడం జరిగింది, మంత్రి డా.గడ్డంవివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అసైన్ భూపాధ్యుతులకు తగు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా.సి.అంజిరెడ్డి, నిర్మల జగ్గారెడ్డి,జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్,జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్దన్, వైస్ చైర్మన్ వందేటి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి.వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, ఎర్రవాలి ప్రవీణ్, ఎనగండ్ల నరేందర్, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనగా, గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు వీరభద్ర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కోఆప్షన్ ఎన్నికల్లో పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

## ఎన్నికైన ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు బిజెపి మద్దతు దారులే



**భైంసా వజ్రభారతి న్యూస్ 19 మే జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా భైంసా మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పంతం నెగ్గించుకున్నారు. మొదట్లో జరిగిన మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల్లో బిజెపి కౌన్సిలర్ ను తప్పుదోవ పట్టించడంతో అప్పట్లో ఎన్నిక రసబాసాగా మారి ఎన్నిక వాయిదా పడగా,మంగళవారం జరిగిన మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల్లో మూడు స్థానాలకు ఎన్నికలు జరగగా మూడు కోఆప్షన్ పదవులు మున్సిపల్ చైర్మన్ మద్దతు దారులు దక్కించుకున్నారు. దీంతో నాలుగు కోఆప్షన్స్ స్థానాల్లో మూడు బిజెపి మద్దతు దారులు కైవసం చేసుకున్నారు.ఎన్నిక ప్రారంభం కావడంతో ఆరుగురు బిజెపి కౌన్సిలర్లు, ఏడుగురు ఇండిపెండెంట్ కౌన్సిలర్లు,ఎక్స్ అఫీషియో సభ్యుని హోదాలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎంఐఎం కౌన్సిలర్లు గైరాజరవడంతో కోఆప్షన్ ఎన్నిక ఏకపక్షం అయింది. అనుకున్న స్థానాలు లేకపోయినప్పటికీ ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ మెంబర్ల ను ద క్కించుకోవడానికి ఎత్తులు వేయడం,పలు ఆరోపణలు చేసినప్పటికీ ఎమ్మెల్యే పటేల్ ముందు ఎలాంటి పాచికలు పారలేదు.మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి నేతృత్వం లో కౌన్సిలర్ లు హైకోర్ట్ కు వెళ్లగా ఎన్నిక జరిగింది.

**ముగ్గురు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక**

మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా తోట లింగురాం, ముజీబ్ అహ్మద్, అల్లకొండ కవిత ఎన్నికయ్యారు. ఇందులో ఇద్దరు తోట లింగురాం,ముజీబ్ హైమద్ లు గతం లో మున్సిపల్ వైస్ చైర్మన్ లు గా పదవులు చేపట్టిన వారే అల్లకొండ కవిత గతంలో కౌన్సిలర్ గా పనిచేశారు.వీరికి నియామక పత్రాలను సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్,ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి,కమిషనర్ లింగయ్య నియామక పత్రాలను అందజేశారు.

**మున్సిపల్ కార్యాలయం ముందు మిన్నంటిన సంబరాలు**

కో ఆప్షన్ ఎన్నికల్లో బిజెపి మద్దతు దారులు ముగ్గురు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కావడంతో మున్సిపల్ కార్యాలయం ముందు సంబరాలు మిన్నంటాయి. బిజెపి నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ వైస్ చైర్మన్ అభిమానులు, టపాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

**అనవసరపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు**

తమ నేత ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ హైమద్ ను హెచ్చరించారు. కో ఆప్షన్ ఎన్నిక ముగిసిన అనంతరం అయన మీడియాతో మాట్లాడారు. మరో మారు ఇలాంటి ఆరోపణలు చేస్తే తగిన రీతిలో సమాధానం చెబుతామన్నారు.గతంలో తప్పు దోవ పట్టించి ఎం.ఐ.ఎం. పార్టీ ఒక కో ఆప్షన్ స్థానాన్ని దక్కించుకున్న విషయం లో న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

## కేబీఆర్ పార్కు చుట్టూ చెట్లు నరకడం పై స్టే

**హైదరాబాద్:** కేబీఆర్ పార్కు చుట్టూ 25 నుండి 35 మీటర్ల మీద ఉండే ఈ ఎస్ జెడ్ పరిధిలో చెట్లను నరకడంపై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్లతో కూడిన ధర్మాసనం స్టే విధించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో పర్యావరణ ప్రేమికురాలు కాజల్ మహేశ్వరి ఈ మేరకు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఇదే విషయంపై మద్యంతర ఉపశమనం కల్పించడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరణను సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టు కు వెళ్లినట్లు తెలియజేశారు. తన న్యాయవాది కే వివేక్ రెడ్డి వాదనలు విన్న సుప్రీంకోర్టు కె.బి.ఆర్ జాతీయ ఉద్యానవనం చుట్టూ ఉన్న పర్యావరణ సున్నిత ప్రాంతం వెడల్పును 29.8 మీటర్ల పరిధికి తగ్గించడంపై సవాలు చేసిన ఆమె వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వం పర్యావరణ సంరక్షణకు గండి కొడుతూ అనేక ఉల్లంఘనలకు పాల్పడుతుందని దీనివల్ల వాతావరణంలో చోటు చేసుకునే అనేక మార్పులు భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తాయని ఆమె అన్నారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU